- ఆశీర్వదించండి.. సైనికుడిగా పనిచేస్తా..
- ప్రజలే నా బలం.. బలగం..
- ఓడిపోయిన ప్రజల్లోనే ఉన్నా...
- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- మంగళ హారతులతో మహిళల స్వాగతం
- సదాశివపేట మండలంలో ప్రచారం

# బీఆర్ఎస్‌తోనే భవితకు భరోసా

సదాశివపేట/ సంగారెడ్డి కలెక్టరేట్/ సంగారెడ్డి, నవంబర్ 24 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లేసి తనను ఆశీర్వదించండి.. మీకోసం సైనికుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కోరారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నా.. గెలిచిన జగ్గారెడ్డి పత్తాలేడు... తాను ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉండి సేవ చేశానన్నారు. సదాశివపేట మండలంలోని నిజాంపూర్, కొల్కూర్, పొట్టిపల్లి, ఏటిగడ్డసంఘం, మాలపాడు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు తిలకంపెట్టి మంగళహారతులతో చింతా ప్రభాకర్‌కు అడుగడుగునా నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు మాయమాటలు చెప్పే జగ్గారెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధిని.. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, ఎంపీపీ యాదమ్మ, సర్పంచ్‌లు అశోక్, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఆరిఫొద్దీన్, బీఆర్ఎస్ నియోజవర్గ నాయకుడు ఆత్మకూర్ నగేశ్, ఎంపీటీసీ మాధవరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**'చింతా'కు మద్దతుగా నాయీబ్రాహ్మణుల ప్రచారం**

నాయీబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా సంగారెడ్డి పట్టణంలో వినూత్న ప్రచారం చేపట్టారు. నాయీబ్రాహ్మణ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు లక్ష్డారం మాణిక్‌ప్రభు ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని సెలూన్ షాపుల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాణిక్‌ప్రభు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులను మేలుకొలుపుతో ఉదయం వేళ షాప్ టూ షాప్, సాయంత్రం ఇంటింటి ప్రచారం చేస్తున్నామన్నారు. బ్యాలెట్‌లో రెండో గుర్తు అయిన చింతా ప్రభాకర్‌కు ఓటు వేయాలని అభ్యర్థించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి, ఇళ్ల స్థలాలు అర్హులకు అందేలా చింతా ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. చింతా ప్రభాకర్ తమ సమస్యలను పరిష్కరిస్తారనే భరోసా ఉన్నదన్నారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు మామిళ్ల నాగభూషణం, వీరన్న, అంజన్న, చెర్యాల ఆంజనేయులు, మురారి, గోపాల్, చరణ్, సత్తయ్య, శ్రీశైలం, రాము, శేఖర్ పాల్గొన్నారు.


**మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలి**

**★ బీఆర్ఎస్ నాయకుడు శ్రావణ్‌రెడ్డి**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని, ఇప్పుడు మరిన్ని పథకాలను ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రకటించారని బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్‌రెడ్డి, వాజిద్ తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించడానికి బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ముందుగా సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి 16 అంశాలతో చింతా ప్రభాకర్ రూపొందించిన మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రావణ్ రెడ్డి, వాజిద్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ 16 అంశాలతో రూపొందించిన మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చింతా ప్రభాకర్ రూపొందించిన మ్యానిఫెస్టో ఉందన్నారు. ప్రతి ఇంటికీ చింతా ప్రభాకర్ మ్యానిఫెస్టోను చేరవేయాలని, ఇందులో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్‌వై నాయకులు అన్వేశ్, భరత్‌గౌడ్, నాగరాజు, దిలీప్, అసద్, సోహైల్ ఒమర్, మతిన్ తదితరులు ఉన్నారు.



సదాశివపేట : పొట్టిపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిచింతా ప్రభాకర్



సదాశివపేట : కొల్కూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎన్నికల ప్రచార ర్యాలీ



సంగారెడ్డి కలెక్టరేట్ : సంగారెడ్డిలో షాప్ టూ షాప్ ప్రచారం చేస్తున్న నాయీబ్రాహ్మణులు



చింతా ప్రభాకర్ రూపొందించిన మ్యానిఫెస్టోను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్‌వై నాయకులు

## విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 24 : ప్రస్తుత శాసన సభ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో విద్యార్థులకు పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యం, ఓటుహక్కు, ఓటు నమోదు, ఎన్నికల సంఘం విధులు, బాధ్యతలు విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు వివరించారు. మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.



సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో మాక్ పోలింగ్



ఓటు వేసిన విద్యార్థినులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**KIDNEY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**CHANGE OF NAME**

★ I, ANURADHA BISHAM, W/o. Bisham Anjaneyulu, R/o. 1-93/1, Minpur, Pulkal, Sangareddy, Telangana-502 293, have Changed My Name to BISHAM MANJULA for all future purposes.
NT-320559

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657